జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :318 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 08 ఆగష్టు 2025






# పులివెందులలో పొలిటికల్ హీట్..

### ఇరు పార్టీల నేతలపై 4 కేసులు

పులివెందుల: కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా వరసగా నాలుగు రోజుల పాటు చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో పోలీసులు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. తెదేపాకు చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేశారనే పిర్యాదు మేరకు వైకాపా నేతలు వేల్పుల రామలింగారెడ్డి, హేమాద్రితో సహా 50 మందిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఇదే గ్రామంలో వైకాపా నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ఫిర్యాదు మేరకు తెదేపా నాయకులు జయభారత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల వైకాపా క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ర్యాలీలు చేయడానికి అనుమతి తీసుకోలేదనే కారణంతో.. ఎంపీడీవో కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డితో సహా 150 మంది వైకాపా నాయకులపై పులివెందుల పోలీసులు ఎన్నికల ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేశారు. ఇటీవల వైకాపా నుంచి తెదేపాలో చేరిన విశ్వనాథ్‌రెడ్డిని ఫోన్‌లో బెదిరించారనే ఆరోపణలతో వైకాపాకు చెందిన నలుగురిపై కేసులు నమోదు అయ్యాయి. వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లికి చెందిన గంగాధర్ రెడ్డిపై కేసులు నమోదు చేశారు.

## మా నాన్నను ఆ ముగ్గురే చంపినట్లు
# సంతకం చేయమన్నారు



కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్‌రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమయ్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. పులివెందులలో పొలిటికల్ హీట్.. "జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. గతంలో తెదేపా నేతలు చంపారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు. ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. మా బంధువు సురేశ్‌పై అవినాష్ అనుచరులు దాడి చేయిం చారనే అనుమానముంది. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి" అని సునీత అన్నారు.

# ఎన్నికల సంఘంపై ఆరోపణలు..
## రాహుల్ గాంధీకి పరిపక్వత లేదు: పీవీఎన్ మాధవ్



ఒంగోలు: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పూర్తి నిరాధారమని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. రాహుల్ ఆరోపణలు పరిపక్వత లేని విధంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఒంగోలులో మీడియాతో మాధవ్ మాట్లాడారు. ఆ ఒక్క నియోజకవర్గంలోనే లక్ష నకిలీ ఓట్లు! – రాహుల్ ఆరోపణలు" రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కర్ణాటక ఎన్నికల సంఘం స్పందించి ఆధారాలు సమర్పించాలని కోరింది. లేదంటే ఆ వ్యాఖ్యలను ఉపసంహకరించుకోవాలని కోరినా ఆయన స్పందించలేదు.




'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# చేనేత కళాకారుల
# ఆదాయాన్ని రెట్టింపు చేయడమే
# లక్ష్యం

- ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం
- ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది
- నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం
- చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు



# రాజీపడే ప్రసక్తే లేదు..
## ట్రంప్ టారిఫ్‌ల వేళ మోదీ స్ట్రాంగ్ మెసేజ్




దిల్లీ: రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. "రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే.

## పేదలకు మెరుగైన వైద్యం
### వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం
చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి



2లో..

## ప్రజలు ఛీత్కరించినా బుద్ది మారదా

తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం

- అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తా
- వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ
- మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- నేత కళాకారులకు అండగా నిలుస్తామన్న లోకేశ్



2లో..

ఉదయం న్యూస్

# చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం




మంగళగిరి: రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు- జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటు-ంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు- ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ- చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు వఅన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీ-చేసి మొదటిసారి 5 వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీ-తో గెలిచారని అన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు. వీవర్ శాల ఏర్పాటు- చేసి 20 మగ్గాలు పెట్టారు. 3 వేల కుటు-ంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీ-టీ-డీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బిసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు- పనిముట్లు- కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు- బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200
యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40 వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ది కలుగుతుంది.
గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

న్యూఢిల్లీ:ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

# పేదలకు మెరుగైన వైద్యం

నూజివీడు:పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా
నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత
కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్




హైదరాబాద్: రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని
కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి



న్యూఢిల్లీ: బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

అమరావతి: తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

# తెలంగానలో పర్యాటక రంగం అభివృద్ధి

హైదరాబాద్: సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు-ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

## చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల

హైదరాబాద్: చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్ద్రర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు-వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు.

# నేత కార్మికులు మహిళల ఆర్థిక సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా చేనేత మరియు జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమంలో మొదటగా చేనేత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.మన గత నాగరికతకు ఆనవాళ్ళు మనం వేసుకునే వస్త్రాలేనని, ఒక చీరను తయారు చేయడం వెనుక ఎంతోమంది కృషి, కష్టం దాగుంటుందనీ, ఒక చీరను తయారు చేయడంలో మీ సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అభివర్ణించారు. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కొరకు మీరందరు కలిసి సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని, అందుకొరకు ఎలక్షన్ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సొసైటీలు కొందరి కొరకు కాకుండా నేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. జిల్లాను గొల్లభామ ఉత్పత్తులకు బ్రాండ్ గా నిలపడంలో మీరందరు కృషి




చేయాలని పిలుపు నిచ్చారు, ప్రతి నేత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్ కు అనుగుణంగా ఉత్పత్తులు రావాలని, ఇందుకొరకు జాతీయ ఉత్పత్తి సంస్థల సహకారం తో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నూతన వస్త్రాలను ఉత్పత్తి చేయాలన్నారు, ఇందుకొరకు ప్రభుత్వం తరపున తన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ప్రతి సోమవారం నేను కాటన్ వస్త్రాలను ధరించడంతో పాటు జిల్లా యంత్రాంగం కూడా కాటన్ దుస్తులు ధరించేలా చూస్తానని తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో మహిళలు సంఘంగా ఏర్పడితే వారందరికీ స్థలం ఇవ్వడంతో పాటు ఆర్థిక తోడ్పాటు కొరకు బ్యాంకర్ల ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ. మహేశ్వరి చీరల్ని నా జిల్లా, మధ్యప్రదేశ్ నుండి వస్తాయని, మీద్వారా తయారు చేయబడే ఒక చీర వారం నుండి 10 రోజులు కృషి ఫలితమని , సిద్దిపేట చేనేతకు ప్రాధాన్యం ఇవ్వాడానికి కృషి అందిస్తానని, సిద్దిపేట గొల్లభామ కు ప్రాచుర్యం కల్పించడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. మనమందరం వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించాలని అప్పుడే సమాజంలో నేత వస్త్రాలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చివరగా గత 40 నుండి 50 సంవత్సరాలుగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న పలువురు నేత కార్మికులను సన్మానించారు. అనంతరం వ్యాసరూప రచన మరియు స్పీచ్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను చాటిన విద్యార్థినులను సత్కరించారు. తదనంతరం నేతన్న పొదుపు పథకం కింద 550 మంది లబ్ధిదారులకు 15,84,000 వేల రూపాయల చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ అధికారి సాగర్, జిల్లా పంచాయితీ అధికారి దేవకీదేవి, ఉద్యానవన శాఖ అధికారి, జడ్పీ సిఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండ పై కంత్రి పనులు!!

తిరుమల, ఉదయం న్యూస్



తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండ పై ధూమపానం కలకలం. తిరుమల కొండపై బహిరంగంగానే ధూమపానం చేస్తున్న ఓ వ్యక్తి.

అర్ధరాత్రి 2:30 నిమిషాలకు భక్తుడు విచ్చలవిడిగా సిగరెట్ తాగుతున్న దృశ్యం.ఇది ఇంటెలిజెన్సీ వైఫల్యం కాదా? ఇంత బహిరంగంగానే ధూమపానం చేస్తుంటే కనిపించని నిఘా.

ఇదే తరహాలో ఇంకా కొండ పైకి ఎటువంటి వస్తువులు వెళుతున్నాయో.

వీఐపీ బ్లాక్ దగ్గర్లో ఈ విధంగా ధూమపానం చేయడం పలు అనుమానాలు కలుగుతున్నాయి.

ఇతని పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# ఆల్బెండజోల్ మాత్రతో ఆరోగ్యం పదిలం.

## చాపాడు వైద్యాధికారులు.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఈ నెల 12వ తేది మంగళవారం జాతీయ నులిపురుగుల దినాన్ని పురస్కరించుకుని చాపాడు మండలంలోని చాపాడు ,నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు . ప్రాథమిక పాఠశాలలు , మాధ్యమిక పాఠశాలలు , ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు ఉన్నత విద్యాసంస్థలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు అనే తారతమ్యం లేకుండా ఆరు నెలల నుండి పంతొమ్మిది సంవత్సరాలలోపు కౌమారులవరకు ప్రతీ ఒక్కరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బాన్డజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టరు కావ్య మాధురి గార్లు మరియు మండల విద్యాధికారులు. వంశీ కృష్ణా, రవిశంకర్ గార్లు తెలియజేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలవయసు పైన ఉన్న బాల బాలికలకు 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్రను రెండు సంవత్సరాలవయసు లోపువారికి సగం మాత్రను( 200 మిల్లీ గ్రాములు)ఇవ్వడం జరిగుతుందని వారు తెలియజేశారు ,భోజనానంతరం ఈ మాత్రను ఇవ్వాలని తీయగా ఉండటం వల్ల ఈ మాత్రను చప్పరించి మింగాలని విద్యార్థులకు మింగించాలని ప్రజలకు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడం జరుగుతుందని తెలియజేశారు. 12వ తేది హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ( మ్యాప్ అప్ డే)నిర్వహించండం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు అంటే ప్రతీ ఆరునెలలకు ఒకసారి దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులలో సామూహిక నులిపురుగుల నివారణకు వీలుకలుగుతుందని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వంద శాతం విజయవంతంచేయాలని వారు కోరారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోడపత్రిక లు ఆవిష్కరించారు .ఆశా కార్యకర్తలకు మందులపంపిణీ చేశారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ మహదేవ్ యాదవ్,మండల అభివృద్ధి కార్యాలయ పరిపాలనాధికారి యు.వి.రామానుజం, సిబ్బంది పి.రాజన్న ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ డీ.సుకన్య,సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, ప్రసాద్, లక్ష్మి దేవి, భవాని, అంగన్వాడీ సూపర్ వైజర్ సుబ్బరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పద్మవ్యూహంలో అపర చాణక్యుడు కేసీఆర్ వాట్ నెక్స్ట్?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కార్తీక దీపం సీరియల్‌లాగా సాగదీస్తున్నారు ముందుకు సాగదు. కానీ ఉత్కంఠగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారు అని హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన ప్రజెంటేషన్ లో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాటల్లో చాలా టెన్షన్ ఉంది. నిప్పులపై నిలబెట్టి అలా ఎంత సేపు ఉంచుతారని ఆయన వేదన పడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఏం చేస్తారో తెలియడం లేదని కానీ రాను రాను ఉక్కపోతను పెంచుకుంటూ పోతున్నారని వారికి అర్థమయింది. కేసీఆర్ కూ ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. రోజూ ఫామ్ హౌస్‌లో గంటల తరబడి పార్టీ నేతలతో సమావేశం అవుతున్నారు. ఎలా ఎదురుదాడి చేయాలన్నదాని పై కసరత్తు జరుపుతున్నారు. కానీ ఏ నిర్ణయానికీ రాలేక పోతున్నారు.

ఇందిరాగాంధీ, చంద్రబాబు పై గతంలో కమిషన్లు వేశారని కానీ ఆ రిపోర్టులు చెల్లలేదని హరీష్ రావు చెప్పారు. నిజంగా కాళేశ్వరం కమిషన్ రిపోర్టు చెల్లక పోతే బీఆర్ఎస్ పార్టీ ఇంత టెన్షన్ పడాల్సిన పని లేదు. అసలు ఆ కమిషన్ ముందు విచారణకు హాజరవ్వాల్సిన అవసరం కూడా ఉండేది కాదు. కమిషన్ కు నేరుగా అరెస్టుకు ఆదేశాలిచ్చే అధికారం ఉండదని చెబుతారు. కానీ కేసీఆర్ సహా పిలిచిన వారంతా విచారణకు హాజరయ్యారు. అంటే చట్ట పరిధిలో ఉన్నట్లే. కమిషన్ ఎవరు తప్పు చేశారో చెప్పింది కానీ, ఫలానా చర్యలు తీసుకోవాలని చెప్పలేదు. తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పింది. కమిషన్ పూర్తిగా న్యాయపరిధిలో తన పని పూర్తి చేసింది.

కమిషన్ రిపోర్టు కాదు సాక్ష్యలూ ఉండాలి..ఉన్నాయి:

ఇందిరాగాంధీ, చంద్రబాబుపై వేసిన కమిషన్ల రిపోర్టుల వల్ల ఏమీ కాలేదని హరీష్ రావు అంటున్నారు. కానీ ఆ నేతలపై చేసిన ఆరోపణలు.. సాక్ష్యాలు చూపించలేక పోయారు. రాజకీయ ఆరోపణలతో ఆ కమిషన్లు వేశారు. చంద్రబాబు పై వైఎస్ వేసిన కమిషన్ల గురించి ప్రస్తుత తరానికి తెలియదు. కానీ నాడు రాజకీయం చేసిన హరీష్ రావు, కేసీఆర్‌లకు తెలుసు. ఇప్పుడు కాళేశ్వరం కమిషన్ అలాంటిది కాదని కూడా తెలిసే అవకాశం ఉంటుంది. ఎందుకంటే తెలంగాణ ఉన్నంత కాలం తమదే అధికారం అన్న ఓ గుడ్డి నమ్మకంతో కాళేశ్వరంను అడ్డగోలుగా నిర్మించారు. నిబంధనలకు ఉల్లంఘించారు. కేబినెట్ ఆమోదాలు లేవు. కేంద్ర సంస్థల నివేదికలు పట్టించుకోలేదు. నిపుణుల కమిటీ రిపోర్టులు చెత్తబుట్టలో వేశారు. కమిషన్ రాజకీయ ఆరోపణలతో ఈ వ్యాఖ్యలు చేయలేదు కదా, అన్ని ఆధారాలతోనే చేసింది.

ఏం చేయాలో డిసైడ్ చేసుకోలేక పోతున్న కేసీఆర్ఈ అంశంపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై కేసీఆర్ ఏమీ డిసైడ్ చేసుకోలేక పోతున్నారు. కక్ష సాధింపులని ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. ఎందుకంటే ఇప్పటి వరకూ రాజకీయ అరెస్టులు జరగలేదు. అరెస్టు చేస్తారని కుట్ర చేస్తున్నారని ఆరోపించలేక పోతున్నారు. అదే సమయంలో కాళేశ్వరం అద్భుతం అని చెప్పి ప్రజల్లోకి వెళ్లలేక పోతున్నారు. నమ్మి అధికారం ఇస్తే నట్టేటముంచారా అని ప్రజలు నిలదీసే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అదే సమయంలో తమను తాము కాపాడుకోవడానికి న్యాయపోరాటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అంతకు మించిన మార్గం లేదు. రాజకీయంగా మాత్రం ఎలా బయటపడాలో, అపరచాణక్యుడిగా పేరు తెచ్చుకున్న కేసీఆర్‌కూ అర్థం కావడం లేదు. అలాంటి పద్మవ్యూహాన్ని రేవంత్ ఆయన చుట్టూ ఏర్పాటు చేశారు.

# ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం.



మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

ఎస్ టి యు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మైదుకూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు అయిన నంద్యాలం పేట, శెట్టి వారి పల్లి, వనిపెంట,లెక్కల వారి పల్లి,మైదుకూరు ఉర్దూ హైస్కూల్ ,గర్ల్స్ హై స్కూల్,ఎస్.మైదుకూరు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య, ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్ టి యు కృషి చేస్తుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న డి ఏ లు ఐ ఆర్ ప్రకటించాలని,ఉపాధ్యాయులకు బోధనేతర పనులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై. వెంకట సుబ్బయ్య,అసోసియేట్ అధ్యక్షుడు జి.మల్లేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బి కే సురేష్, ఎస్ టి యు మైదుకూరు రీజియన్ కన్వీనర్ వెంకటేశ్వర రాజు,ఎస్ టి యు మైదుకూరు మండల అధ్యక్షులు రమణయ్య,జి. చంద్ర శేఖర్,కె.ఆనంద రావు,యు.రవీంద్రా రెడ్డి, ఇ.ఈశ్వరయ్య,కిరణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.ఎఫ్. సభ్యత్వ నమోదు కార్యక్రమం


ఉదయం న్యూస్ వనపర్తి




ఆగస్ట్ 7 ,వనపర్తి: వెనుకబడిన కులాల సమాఖ్య %BCF% ప్రాథమిక , క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం వనపర్తి పట్టణంలోని బాలానగర్లో ప్రారంభమైంది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి .సి .ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ హాజరైనారు. పుట్టపాకుల బాలస్వామి మొదటి సభ్యత్వం తీసుకున్నారు . వరుసగా %BCF% రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతు గౌడ్ , కే వెంకటేశ్వర్లు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపిటీసీ, రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వి . సురేందర్ బాబు, వనపర్తి పట్టణ నాయకులు బొడ్డుపల్లి మన్నెం, ఉందేకోటి బీసన్న , ఉందేకోటి వెంకటస్వామి , బొడ్డుపల్లి కుమార్ ,బొడ్డుపల్లి తిరుపతయ్య సభ్యత్వం తీసుకున్న వారిలో ఉన్నారు . ఈ సందర్భంగా చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాలుగా హక్కులు ఆత్మగౌరవం అధికారం విద్య ఉద్యోగం ఉపాధి లేకుండా దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న బీసీలు కులవృత్తులను నమ్ముకొని జీవన విధ్వంసమై ఆకలి చావులు ఆత్మహత్యలు వలస చావులు నిత్య కృత్యం అయినాయి . కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించి తీర్మానించి రాష్ట్రపతి దగ్గరికి పంపించడం జరిగింది. కేంద్రంలోని బిజెపి పార్టీ పార్లమెంటులో బిల్లును ఆమోదం చేసి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉంది కానీ బిజెపి ఏవో కుంటి సాకులు చెబుతూ కాపీ వేస్తున్నారు కాబట్టి వీరిపై వర్ధిలు తీసుకురావడానికి ఢిల్లీలో ఈనెల 5 6 7 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ 72 గంటల దీక్ష చేపట్టారు కాబట్టి ఇప్పటికైనా బిజెపి దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఇవ్వాలి అన్నారు. గ్రామ గ్రామంలో బీసీలు చైతన్యమై ఎక్కడికక్కడ ఉద్యమాలు చేస్తే తప్ప ఈ అగ్రకుల ఆధిపత్యం లోని పార్టీలు ఆమోదించమని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా తెలంగాణ రాబిన్ ఫుడ్ పేద ప్రజలకు పెన్నిధి ప్రజా బంధువు పండుగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని అదేవిధంగా పండుగ సాయన్న జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

ఆత్మకూరు ఉదయం



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆగస్టు నెల 12వ తేదీన అన్ని అంగన్వాడి లలో, స్కూళ్లలోనూ, కాలేజీలలో ఆల్బెండజోల్ మాత్రలను ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు అందజేయుదురు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో సయ్యద్ ఉమర్ గారు గోడపత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ జి పవన్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఖుద్దూస్ , సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరు పెద్ద మస్తానయ్య పబ్లిక్ హెల్త్ నర్స్ భ్రమరాంబ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ధనలక్ష్మి, మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ రమణమ్మ, మధు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ జి పవన్ కుమార్ గారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల రింగ్ వర్మ, హుక్కువర్మ, పిన్ వర్మ లాంటి నులిపురుగులు నశించి పోతాయి. ఈ విధంగా సంవత్సరానికి రెండుసార్లు వేసుకోవడం వల్ల నులిపురుగులు లేని సమాజం ఏర్పడడమే కాక మనం తీసుకున్న ఆహారం నుండి రక్తహీనత రాకుండా కాపాడుకోవడంలో ముందు ఉంటామని, ఆరోగ్యమే మహాభాగ్యము కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచు కోవాలని తెలియజేశారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల!

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్




సెప్టెంబర్ 9 న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది, అధికారికంగా నామినేషన్ ప్రక్రియను ప్రారంభించింది, నోటిఫికేష న్ లోని వివరాలు ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ ఈ పత్రాలను ఆగస్టు 22న పరిశీలిస్తారు.

దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు అనివార్యం కావడంతో ఈ ప్రక్రియ మొదలైంది. ప్రస్తుతం ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన?డ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ఎన్నికలు జరపాల్సిన అవసరం ఏర్పడింది. ఆరోగ్యం సహకరించడం లేదని కారణం చూపుతూ ధన?డ్.. జూలై 21వ తేదీన పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఆయన పదవీకాలం 2027 ఆగస్టు వరకు ఉంది. అయితే రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన వెంటనే కొత్త వ్యక్తిని ఎన్నుకోవాలి. ఈ నిబంధ నలకు అనుగుణంగానే ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.

ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభం అవుతుందని తెలిపింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయండి

చింతపల్లి/అరకులోయ ఉదయం న్యూస్/



ఆదివాసీగిరిజన సంఘం మండల ప్రధాన కార్య దర్శి సాగిన చిరంజీవి చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పిన్న కొత్తూరు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ వార్సోత్స వాలు పురస్కరించుకుని గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా అవిష్క రణ చేయడ మైన్నది. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున జీవో నెంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యా య రిజర్వేషన్ ను జీవో ను తీసుకుని వచ్చి ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటన చేయాలి. జీవో నెంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో నెంబర్ 3 చట్టబద్ధంగా ఉండగా 19 శాఖల్లో 35 రకాల ఉద్యోగాలు ఆదివాసుల హక్కుగా పొందేవారు 2020లో సుప్రీం కోర్ట్ జీవో నెంబర్ 3 రద్దు చేయడంతో ఏజెన్సీలో హక్కు గా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయింది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పట్టించడంతో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగింది రాష్ట్ర ఏజెన్సీ ఐటీడీఏ పరిధిలో 766 నోటిఫికేషన్ చేస్తే ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే ఆదివాసీ ప్రాంతంలో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు ఆరు శాతం పోస్టులు ఆరు శాతం నివాసం ఉన్న గిరిజన నేతలకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ మరియు ఇతర ఆదివాసి సంఘాల పోరాటలతో %జమీ% కార్యాలయంలో చర్చలు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తారు ప్రభుత్వం రంపచోడవరం పార్వతిపురం మన్యం పాడేరులో ఐటిడిఏ లో జీవో నెంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయం సేకరణ చేసినప్పుడు ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియమక చట్టం చేసి రాజ్యాంగ రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది ప్రభుత్వం మాత్రం జీవో నెంబర్ 3 చట్టబద్ధతకు 3 ఆప్షన్లను పరిశీలన చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్ లైన 50% మరియు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100% ఉద్యోగ కల్పనకు కట్టుబడి

ఉన్నట్లు ప్రకటన చేస్తూ మరోవైపు మెగా డీఎస్సీలో ఆదివాసులకు ఆరు శాతం రిజర్వేషన్స్ అమలకు పూనుకొని ఆదివాసులకు అన్యాయం చేస్తున్నది మెగా డీఎస్సీ నుండి ఆదివాసి ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ షెడ్యూల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం కమిటీ సభ్యులు గేమెల లక్ష్మయ్య సీదేరి మల్లేశ్వరరావు చిన్నారావు గ్రామస్తులు పాల్గొన్నారు

# స్కూటీ డిక్కీలో పెట్టిన డబ్బులు మాయం...

## ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సంఘటన...

## టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు

ప్రొద్దుటూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

రాజుపాలెం మండలం టంగుటూరు హరిజనవాడ ఎంపీపీ స్కూల్లో టీచర్ పని చేస్తున్న కల్లూరు రమణారెడ్డి ప్రొద్దుటూరు పట్టణం గోకుల్ నగర్ వన్ లో నివాసం ఉంటున్నాడు. తన ద్విచక్ర వాహనం డిక్కిలో పెట్టిన మూడు లక్షల 95 వేల రూపాయల డబ్బులు ఎవరో దొంగలు ఎత్తుకెళ్లారని ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. తన భార్య సబితా రెడ్డి అన్నమయ్య జిల్లా చిట్వేలి లోని జడ్పీ హైస్కూల్లో టీచర్గా పని చేస్తుందని తెలిపారు.

ప్రొద్దుటూరు టౌన్, హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసము ఉండే బీరం రామాంజనేయుల రెడ్డి నాకు మంచి స్నేహితుడని , రెండు సంవత్సరాల క్రిందట మేమిద్దరమూ కలిసి ప్రొద్దుటూరు మండలము, గోపవరం పంచాయితీలోని ప్రేమ్ నగర్ 2 లో 6.019 సెంట్ల స్థలమును కొనుగులుచేసి ఉన్నామని పేర్కొన్నారు. ఆ స్థలమును మేమిద్దరమూ కలిసి కడప టౌన్ కు చెందిన బల్లాని మల్లేశ్వరి అనే ఆమెకు రూ.9,91,000/- లకు అమ్మగా. అందులో భాగముగా ఆమె మంగళవారం తన ఖాతాలో రూ.4,95,500/-ల డబ్బులను జమ చేసినట్లు వివరించారు. స్థలం రిజిస్ట్రేషన్ కోసము బుధవారం మధ్యాహ్నం నుండి సెలవు తీసుకొని స్కూలు నుండి ప్రొద్దుటూరుకు వచ్చినానని , తర్వాత నేను ఏపీ39 కేపీ 5092 రిజిస్ట్రేషన్ నెంబర్ గల స్కూటీలో ప్రొద్దుటూరు టౌన్, గాంధిరోడ్డులోని ఇండియన్ బ్యాంకు వద్దకు పోయి స్థలం అమ్మగా వచ్చిన డబ్బులను నా అకౌంట్ నుండి విత్ డ్రా చేసుకొని, ఆ డబ్బుల కట్టలను స్కూటీ యొక్క సీటు క్రింద ఉన్న డిక్కిలో పెట్టి లాక్ చేసుకొన్నానని తెలిపారు. తర్వాత అక్కడ నుండి నేను మధ్యాహ్నం సుమారు 3.15 గంటలకు ప్రొద్దుటూరు టౌన్, కొర్రపాడు రోడ్డులోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్దకు పోయి, ఆఫీస్ ముందర నా స్కూటీని పార్క్ చేసి, లాక్ చేసినాను. అప్పటికి నా స్కూటీ యొక్క డిక్కీలో డబ్బులు ఉండినవి. తర్వాత నేను రిజిస్ట్రేషన్ ఆఫీస్ లోకి పోయి మా స్థలం అమ్మిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లో సంతకాలు చేసినానని , పని అయిపోయిన తర్వాత అక్కడ నుండి సాయత్రం సుమారు 4.30 గంటలకు మా యింటి వద్దకు పోయి స్కూటీ యొక్క డిక్కీలో పెట్టిన డబ్బులు తీసేందుకు సీటును ఓపెన్ చేసి చూడగా అందులో రెండు ఐదు వందల నోట్లు అనగా ఒక లక్ష రూపాయలు డబ్బులు మాత్రమే ఉండినవి. మిగతా రూ.3,95,500/-లు డబ్బులు కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున నా డబ్బులను దొంగలించుకొని పోయిన వారిని కనిపెట్టి, వారి నుండి రికవరీ చేసి నా డబ్బులను నాకు అప్పగించి న్యాయం చేయవలసినదిగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు వివరించారు..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొద్దుటూరు టూ టౌన్ సీఐ సదాశివయ్య తెలిపారు. బంగారు దుకాణాలకు , బ్యాంకుల వద్దకు వెళ్లే వారు వాహనాల్లో డబ్బులు ఉంచి , బంగారు నగలు వంచి వెళ్ళవద్దని కచ్చితంగా వాటిని తీసుకొని వెళ్లాలని సూచించారు.

దొంగలు అన్నింటినీ గమనిస్తుం టారని ఎక్కడ ఏ చిన్న అనుమానం వచ్చినా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.

# వివేకా హత్య కేసు ఇన్వెస్టిగేషన్ కంప్లీట్

# సుప్రీంకు విన్నవించిన సీబీఐ

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి






మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో కీలక పరిణామం చోటుచేసకుంది. ఈ మేరకు కేసులో ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిందని సీబీఐ తరపు న్యాయవాది దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కు తెలిపారు. అందుకు సంబంధించి పూర్తి నివేదికను కూడా కోర్టుకు సమర్పించారు. ఒకవేళ సుప్రీం కోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణనను కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ అంశంపై మరికొద్దినేపట్లో జస్టిస్ సుందరేశ్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇటీవలే మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో మూడు అంశాలపై సీబీఐ (సీబీఐ) అభిప్రాయం తెలపాలని సుప్రీం కోర్టు ధర్మాసనం కోరిన విషయం తెలిసిందే. వారి ఒపినియన్ చెప్పిన తరువాతే వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా..లేదో చెబితేనే కేసు కొలిక్కి రానుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపై కూడా సీబీఐ ఒపీనియన్ చెప్పాల్సి ఉంది. ఇక కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏకకాలంలో కొనసాగించే అవకాశం ఉందా లేదా అనే అంశంపై సీబీఐ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. కాగా, వివేకా హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు పలువురు నిందితులకు తెలంగాణ హైకోర్టు గతంలో బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ.. వివేకా కుమార్తె సునీతా రెడ్డి సీబీఐ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్లను ఇప్పటికే పలుమార్లు జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం విచారించింది. వాదానల సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు బెయిల్‌పై ఉన్న మిగతా నిందితులంతా సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీతా రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తన వాదనలు వినిపించారు. సిబిఐ అధికారి రామ్‌సింగ్‌తో పాటు సునీతా రెడ్డి దంపతులపై దాఖలైన కేసులో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు

చేసిన క్లోజర్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుని అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిద్ధార్థ్ లూథ్రా ధర్మాసనానికి విన్నవించారు. ఈ క్రమంలోనే అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీం కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందోనని వైసీపీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# అధికారులు నిర్లక్ష్యనికి మంజూరు కాని పెన్షన్.

**దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకోని సచివాలయం సిబ్బంది.**

/అరకులోయ ఉదయం న్యూస్/



అరకులోయ మండలంలోని బస్కి పంచాయితీ దేవరపల్లి గ్రామానికి చెందిన బాకా సుందరమ్మ( 49) వితంతువు దరఖాస్తు చేసిన పెన్షన్ రావడంలేదు. తన భర్త అయ్యిన బాకా గోపన్న మరణించడంతో వితంతువు పింఛన్లు కోసం బస్కి గ్రామ సచివాలయంలో అనేక సార్లు దరఖాస్తులు చేసిన అధికారులు ఎవరు కుడా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పింఛను కోసం ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు దరఖాస్తులు ఇచ్చాం రేపు, మాపు పెన్షన్ వస్తాదని ఎదురు చూస్తూనే ఉన్నాం. రెండేళ్ళు కావస్తున్నా పింఛను మంజూరు కాలేదని ఆమె తెలిపారు. దరఖాస్తులు పక్కన పెట్టి అడిగితే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆమె తెలిపారు. ఎంపిడిఓ కు కుడా పిర్యాదు చేసిన కనీసం పట్టించుకోవడం లేదు, మండలాధికారులే సమస్యలు పరిష్కరించకపోతే మరి ఎవరు పరిష్కరిస్తారని ఆమె అన్నారు. తన భర్త కు వచ్చే పెన్షన్ పై భార్య భర్తలు ఆధారపడి జీవనం గడిపేవారని, భర్త చనిపోయాక పింఛన్ ఆగిపోయింది. దీంతో ఆమె కొత్త పెన్షన్ కు దరఖాస్తు పెట్టడం జరిగిందని అధికారులు నిర్లక్ష్యం కారణంగా పెన్షన్ మంజూరు కాలేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పెన్షన్ మంజూరు చేసి అందుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు.

# అంతర్ జిల్లా దొంగల అరెస్ట్ కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లాలో పలు ప్రాంతాలలో దొంగతనాల పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్..తాళాలు వేసిన ఇళు ,, బంగారు దుకాణాలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడిన వైనం..మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో అధికంగా చోరీలు చేసిన నిందితులు..వీరి వద్ద నుండి సుమారు అరకేజి బంగారు, 10 కేజీల వెండి ఆభరణాలు, చోరికి గురైన ఒక బైక్ స్వాధీనం..వీరు ఇద్దరి పై జిల్లాలో పదుల సంఖ్యలో చోరీ కేసులు, ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల నమోదు

# కేసీఆర్‌ను అరెస్టు చేస్తే?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కేసీఆర్‌ను హింసించడానికే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడవద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు కూడా ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్.. కేసీఆర్ పాత్ర గురించి విస్పష్టంగా చెప్పిన వైనం చూస్తే.. అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ 1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందన్నదే ఇప్పుడు అసలు కీలకం.

**కేసీఆర్‌ను అరెస్టు చేస్తే ప్రజల నుంచి స్పందన వస్తుందా?**

కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేక పోతున్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బీఆర్ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.

**కక్ష పూరితంగా అరెస్టు చేశారని అనుకుంటేనే ప్రజల సానుభూతి!**

రాజకీయ నేతల అరెస్టులను ప్రజలు రెండు రకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టు చేయడం. ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా.. తప్పు ఏం చేశారో చెప్పకుండా రాత్రికి రాత్రి అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి రియాక్షన్ వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల కేసీఆర్ ను అరెస్టు చేసినప్పుడు అనుకున్నదేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది రియాక్షన్ కనిపించదు.

**సానుభూతి రాకపోతే పార్టీ ఉనికి పెను ప్రమాదం!**

బీఆర్ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా లేదా అన్న విషయమే కీలకం. ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటల పాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండి సంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.

కేసీఆర్ వయసు, ఆరోగ్యం కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే..అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది. అదే చేస్తే రేవంత్ రెడ్డి మంచితనం పైనే ప్రజల్లో ఎక్కువ చర్చ జరుగుతుంది.



# సీఎం రేవంత్‌కు గోల్డెన్ చాన్స్!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు పార్టీపై పెంచుకునే అద్భుతమైన అవకాశం వచ్చింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ హైకమాండ్ ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదు. పార్టీ, ప్రభుత్వంలో తీసుకునే నిర్ణయాలపై ఎప్పటికప్పుడు నియంత్రణలు విధిస్తూ వచ్చింది. ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డి తన చుట్టూ హైకమాండ్ కట్టేసిన సంకెళ్లను మెల్లగా వదిలించుకుంటూ వస్తున్నారు. కాంగ్రెస్ సంస్కృతిని అర్థం చేసుకుని ఆ పార్టీ హైకమాండ్ కు బహిరంగ విధేయత ప్రకటిస్తూ.. మరో వైపు రాష్ట్రంలో తన గ్రిప్ పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవరిస్తున్నారు. ఇప్పుడు పార్టీపై పట్టు సాధించే మరో అవకాశం రాజగోపాల్ రెడ్డి రూపంలో వచ్చింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడితే రెబల్ ముద్ర వేసి.. బలవంతుడని అనుకుంటారని రాజగోపాల్ రెడ్డి అనుకుంటున్నారు. ముఖ్యమంత్రిని టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతీ విషయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆయనను ఉపేక్షిస్తే. ఇతరులూ బయలుదేరుతారు. రేవంత్ ను వ్యతిరేకించే వారికి హైకమాండ్ సపోర్టు లభిస్తుందన్న అభిప్రాయం పెరుగుతుంది. ఇలాంటి సమయంలో పార్టీ కేంద్ర నాయకత్వం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా. క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నందుకు రాజకీయ జీవితం ముగిసిపోయే చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇతరులు రెబల్ గా మారాలన్న ఆలోచనకు రారు. హైకమాండ్ దృష్టికి రాజగోపాల్ వ్యవహారం,

హైకమాండ్ దృష్టికి రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ద్వారా ఆయన పని పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి బ్రదర్స్ ఎలా వ్యవహరించారు, మునుగోడు ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించారు. ఎన్నికలకు ముందు ఏం చేశారు.

# రెండు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం.!




హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

రెండు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రతిష్టంభన నెలకొంది. గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ పెండింగ్, కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం తెలపక.పోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేనట్లేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఒకటి రెండు రోజుల్లో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పది రోజుల్లో వారికి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ



తెలంగాణ: పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఖమ్మం జిల్లాకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్న 1,132 డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల్లోగా ఈ ఇళ్ల పంపిణీకి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల నమూనాలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

పేదవారి సొంతింట కల సాకారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హౌసింగ్ స్కీమ్‌ను అమలు చేస్తున్నాయి. ఇక తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇక గత బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టారు. అయితే అది ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. చాలా చోట్ల డబుల్ బెడ్రూం ఇంటి నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. కొన్నిచోట్ల డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తయినా వాటి పంపణీ జరగలేదు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 10 రోజుల్లోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని సూచించింది.ఆ వివరాలు..

ఖమ్మం జిల్లాలో నిర్మాణం పూర్తయ్యి, కొన్ని వివిధ నిర్మాణ దశలో ఉండి.. పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్న 1,132 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను.. అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సంబంధిత అధికారులతో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాకు 7,229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయని.. వాటిల్లో 6,107 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మిగతా 1132 ఇళ్లలో.. 655 ఇండ్లు నిర్మాణ దశలో ఉండగా.. మరో 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని కలెక్టర్‌కు తెలిపారు. ఈక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు కేటాయించిన 7,229 డబుల్ బెడ్రూం ఇళ్లలో 6,107 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇవి పోగా 1,132 డబుల్ బెడ్రూం ఇళ్లు మిగిలాయి. వీటి పంపిణీ కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి మంజూరు చేయాలని.. ఈ మేరకు అధికారులు లిస్ట్ రెడీ చేసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం మిగిలిన 1,132 డబుల్ బెడ్రూం ఇళ్లలో 260 ఇళ్లు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని, 217 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది కానీవాటికి మౌలిక వసతులు కల్పించలేదు. ఇవి పోగా మిగిలిన 655 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈక్రమంలో ఇంటి నిర్మాణం పూర్తయ్యి పంపిణీకి సిద్దంగా ఉన్న 260 ఇళ్ల కోసం 10 రోజుల్లోగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 655 ఇండ్లలో ఇండిపెండెంట్‌గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో నిర్మించుకునేలా చూడాలన్నారు.

# కడప జిల్లాలో పలువురు సిఐల బదిలీలు..

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఎర్రగుంట్ల సీఐగా ఉన్న నరేష్ బాబు జమ్మలమడుగు సిఐగా బదిలీ..బద్వేల్ సిఐగా ఉన్న రాజగోపాల్ ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐగా బదిలీ..జమ్మలమడుగు సిఐ గా ఉన్న లింగప్ప బద్వేల్ సిఐగా బదిలీ..కడప విఆర్ లో ఉన్న సిఐ భాస్కర్ రెడ్డి జమ్మలమడుగు రూరల్ సిఐగా బదిలీ..రాయచోటి ట్రాఫిక్ సిఐ గా ఉన్న విశ్వనాథ్ రెడ్డి ఎర్రగుంట్ల సీఐగా బదిలీ..వి ఆర్ కడపలో ఉన్న సిఐ సురేష్ రెడ్డి సోషల్ మీడియా సైబర్ సెల్ సీఐగా నియామకం..రాజంపేట సీఐ రాజా కొండాపురం సిఐగా బదిలీ..వియర్ కడపలో ఉన్న నాగార్జున రాజంపేట సిఐగా బదిలీ...

# లైసెన్స్ రెన్యూవల్, వెహికల్ రిజిస్ట్రేషన్ ఇక ఈజీ..




హైదరాబాద్: తెలంగాణ రవాణా శాఖ సారథి, వాహన్ పోర్టల్లను అందుబాటులోకి తెచ్చింది. సారథి ద్వారా లైసెన్స్ రెన్యూవల్, అడ్రస్ మార్పు లాంటి సేవలు పొందవచ్చు. మరో 45 రోజుల్లో వాహన్ సేవలు కూడా అందు బాటులోకి వస్తాయి. కొత్త వాహనాల రిజిస్ట్రేష న్ ఇకపై డీలర్ల వద్దే పూర్తి చేయవచ్చు.

ఇక నుంచి లెసెన్స్ రెన్యూవల్, వెహికల్ రిజిస్ట్రేషన్ చాలా ఈజీ కానుంది. నగరంలో కొత్త సేవలు షురూ కానున్నాయి. తెలంగాణ రవాణా శాఖ తమ సేవలను మరింత వేగ వంతం చేసేందుకు, పారదర్శకంగా నిర్వహిం చేందుకు సారథి, వాహన్ పోర్టల్లను అందు బాటులోకి తెచ్చింది. తొలుత సికింద్రాబాద్, ఖైరతాబాద్‌లలో ప్రయోగాత్మకంగా ప్రారం భించిన సారథి సేవలు ఇప్పుడు నగరంలోని అన్ని రవాణా కార్యాలయాల్లో అందుబాటు లోకి వచ్చాయి.

సారథి సేవల్లో భాగంగా.. ఇకపై లైసెన్స్ డేటాను ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో బదిలీ చేసుకోవచ్చు. నిర్ణీత ఫీజు చెల్లించి ఈ సేవలను పొందవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్‌ల రెన్యువల్స్, అడ్రస్ మార్పు వంటి పనులు కూడా సారథి పోర్టల్ ద్వారానే పూర్తి చేసుకో వచ్చు. ప్రస్తుతం పోర్టల్‌లో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయని, డాక్యుమెంట్లు, ఫొటోలు అప్‌లోడ్ కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది వాహనదారులకు సహాయం అందిస్తున్నారు. వాహన్ సేవలు మరో 45 రోజుల్లో హైదరా బాద్ వ్యాప్తంగా అందుబాటులోకి రానున్నా యి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంతా వాహన్ పోర్టల్‌లో అధికారి కంగా నమోదు చేస్తారు. వాహనం కొన్నప్పుడే డీలర్ల వద్దే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయను న్నారు. రవాణా శాఖ సేవలను మొబైల్ ద్వారా కూడా సులభతరం చేసేందుకు ఎం-పరివాహన్ యాప్‌ను అందు బాటులోకి తెచ్చేం దుకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ యాప్ ద్వారా వాహనాలకు సంబంధించిన వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ కొత్త సేవలు వాహనదా రులకు సౌలభ్యం కల్పించడంతో పాటు, రవాణా శాఖ కార్యకలాపాలను మెరుగుపరు స్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు



తెలంగాణ: పంచాయతీరాజ్ శాఖలో నకిలీ హాజరు వ్యవహారం కలకలం రేపుతోంది. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు నమోదులో అవకతవకలు జరిగాయని గుర్తించారు. ముఖ్యమంత్రి ఫోటోను కూడా వాడి అటెండెన్స్ వేసిన ఘటనలు వెలుగులోకి రావడంతో మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇలా నకిలీ హాజరు నమోదు చేసిన 533 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. విచారణ అనంతరం వీరికి నోటీసులు అందజేస్తున్నారు. ఈక్రమంలో ఓ జిల్లాలో అధికంగా 82 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

తెలంగాణలో పంచాయతీరాజ్ శాఖలో ప్రస్తుతం నకిలీ అటెండెన్స్ వ్యవహారం పెను దుమారాన్ని రేపుతోంది. విధులకు హాజరు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రభుత్వం ఫేస్ రికగ్నైజేషన్ యాప్ విధానాన్ని అమలు చేస్తోంది. అయితే కొందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు అతి తెలివి ప్రదర్శించి.. ఖాళీ కుర్చీలు, తప్పుడు ఫొటోలు.. ఆఖరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో కూడా వాడి.. అటెండెన్స్ వేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో నకిలీ హాజరు నమోదవ్వడంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దీంతో రంగంలోకి దిగిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఫేక్ అటెండెన్స్ నమోదు చేసిన 533 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. వీరిపై జిల్లాలా వారిగా అధికారులు విచారణ జరుపుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారికి నోటీసులు అందజేస్తున్నారు. అలా ఒక్క జిల్లాలోనే ఏకంగా 82 మంది పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఆర్ ఎస్ అటెండెన్స్‌లో అక్రమాలకు పాల్పడిన 82 మంది పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. వీరందరికి కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ 82 మంది పంచాయతీ సెక్రటరీలు డ్యూటీలకు వెళ్లకుండా ఇంటి వద్ద నుంచే యాప్‌లో తప్పుడు ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసినట్లు తేలింది. ఈ క్రమంలో అధికారులు వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే ఐదుగురు కార్యదర్శులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌పై అందిన ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ చేశారు. అలానే రాజన్నసిరిసిల్లా జిల్లాలో 33 మంది పంచాయతీ సెక్రటరీలను గుర్తించారు.

ఖమ్మం జిల్లాకు చెందిన వారిలో 42 మంది కార్యదర్శులు ఉన్నారు. ఈక్రమంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ 42 మంది కార్యదర్శులతో పాటు 17 మంది ఎంపీఓలను బాధ్యులను చేస్తూ నోటీసులు జారీ చేశారు. విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారు. అయితే ఈ స్కామ్ జరగడానికి ప్రధాన కారణం ఏంటంటే పంచాయతీ కార్యదర్శులు సరిగా విధులకు హాజరు కావడం లేదని ఫిర్యాదులు రావడంతో వారి హాజరును పారదర్శకంగా పర్యవేక్షించడానికి ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను ప్రవేశపెట్టారు. కానీ.. కొందరు కార్యదర్శులు ఈ సాంకేతికతను కూడా తమ నిర్లక్ష్యానికి అనువుగా మార్చుకున్నారు. తాజాగా వీరి హాజరుపై ఫిర్యాదులు అందడంతో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా, ఈ ఫేక్ అటెండెన్స్ వ్యవహారం బయటపడింది.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టిన టీడీపీ శ్రేణులు



తుగ్గలి: ఉదయం న్యూస్:

తుగ్గలి మండలం పరిధిలోని రాంకొండ గ్రామంలో పత్తికొండ శాసన సభ్యులు కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మసాల శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సలహా దారులు మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ ముంతాజ్ బేగం,హెల్త్ అసిస్టెంట్ ఉషా రాణి మరియు గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్ నాగరాజు పర్యవేక్షణలో స్వచ్ఛ సేవా గ్రామ పారిశుధ్య కార్మికులు గ్రామంలోని త్రాగు నీటి ట్యాంకులను, ట్యాంకుల దగ్గర పేరుకుని ఉన్న పాచిని బ్లీచింగ్ పౌడర్ తో కలిపి పరిశుభ్రంగా చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మసాల శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పారిశుధ్య పనులను పత్తికొండ శాసన సభ్యులు కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పరిసర ప్రాంతాలను నీటి ట్యాంకులను పరిశుభ్రంగా చేయించడం సంతోషంగా ఉన్నదని,గ్రామ ప్రజల ఆరోగ్యవసరాల నిమిత్తం వారికి పరిశు భ్రతలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు మహేష్,వెంకటేష్,చెన్న కేశవ,మోహన్,అనిత్,అనిల్,పారిశుధ్య కార్మికులు లోకదాసు,గురుదాసు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక రోగిని ప్రేమతో మారుద్దామనుకుంది..



హైదరాబాద్: అతి మంచి తనం ఎంతటి కీడు చేస్తుందో వివరించే సంఘ టన ఒకటి వెలుగులోకి వచ్చింది. రోగి మీద జాలిపడిన ఓ సైకాలజిస్ట్.. అతడితో పరిచయం పెంచుకుంది. స్నేహం చేసింది. చివరకు అతడిని ప్రేమించింది. తల్లిదండ్రు లకు తన ప్రేమ విషయం చెప్పింది. కానీ వారు అతడిని చేసుకునేందుకు అనుమతించలేదు. చివరకు పెద్దల అంగీకారంతో ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వివాహం తర్వాత తన ప్రేమతో అతడిని మార్చుకోవచ్చని అనుకుంది. కానీ ఇదేమైనా సినిమానా.. కాదు కదా. పెళ్లైన కొన్నాళ్లకే ఆమెకు వాస్తవం తెలిసింది. అతడిని మార్చుకోవడం సంగతి పక్కకు పెడితే.. వేధింపులు భరించలేక సదరు సైకాలిజస్ట్ ఆత్మహత్య చేసుకుంది. మానసిక రోగి జీవితాన్ని బాగు చేసి.. తనను భద్రంగా చూసుకునే జీవిత భాగస్వామిగా మార్చుకోవాలని భావించి.. ప్రేమించి.. అతడిని పెళ్లి చేసుకున్న ఓ సైకాలజిస్ట్.. చివరకు అతడి వేధింపులు భరించలేక ఆత్మ హత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

సనత్‌నగర్ జెక్ కాలనీలో నివాసముండే ఎస్ఐ నర్సింహగౌడ్ కుమార్తె రజిత(33) సైకాలజీ చేసింది. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆమెకు బంజారాహి ల్స్‌లోని ఓ మానసిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న.. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన ఆగు రోహిత్(33) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో రోహిత్ తనను తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నని రజితతో పరిచయం చేసుకు న్నాడు. అది కాస్త స్నేహం.. ఆపై ప్రేమగా మారింది. ఈ క్రమంలో రోహిత్ ప్రవర్తన చూసిన రజిత..అతడు తనను నిజంగానే ప్రేమిస్తున్నాడని భ్రమ పడింది. ఆమె కూడా అతడిని ప్రేమించ సాగింది. పైగా మానసిక పరిస్థితి సరిగా లేని రోహి త్‌ను తన ప్రేమతో మార్చుకోవాలని భావించింది. అతడిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న రజిత తన ప్రేమ గురించి తల్లిదండ్రులకు తెలిపింది. అయితే రోహిత్ గురించి తెలుసుకున్న రజిత తల్లిదండ్రులు.. వారి పెళ్లికి అంగీకరించలేదు. కానీ రజిత పట్టుబట్టి తన తల్లిదండ్రులను ఒప్పించి.. రోహిత్‌ను వివాహం చేసుకుంది. ప్రేమించిన వాడినే భర్తగా పొందడంతో ఇక తన జీవితం సంతోషంగా సాగిపోతుందని రజిత కలలు కనసాగింది. కానీ ఆమె ఆశలు, కలలు అన్నీ చెదిరిపోయాయి. పెళ్లైన కొన్నాళ్లకే రోహిత్ తన అసలు రంగు బయట పెట్టాడు. ప్రారంభంలో తనను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకున్న రోహిత్.. వివాహం తర్వాత మాత్రం జల్సాలు చేస్తూ.. పని చేయకుండా గడిపేవాడు. తన ఖర్చుల కోసం రజిత జీతం డబ్బులు లాక్కునేవాడు. ఆమె నగరంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో చైల్డ్ సైకాలజిస్ట్‌గా పనిచేసే వారు. చెడు అలవాట్లు మానుకోవాల్సిందిగా రజిత అనేక సార్లు చెప్పినా.. రోహిత్‌లో మార్పు రాలేదు. దీనికి తోడు రోహిత్ తల్లిదండ్రులు, అతడి సోదరు డు కలిసి రజితను వేధించేవారు. డబ్బులు ఇవ్వక పోతే ఆమెని కొట్టేవారు. రోహిత్ వేధింపులు భరించ లేక.. జులై 16న రజిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. కానీ అదృష్టవశాత్తు ఆమెని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రమాదం తప్పింది. కానీ రజిత ఆలోచన మాత్రం మారలేదు. జులై నెలలోనే మరోసారి ఆత్మహత్యాయత్నం చేసింది. జులై 28న బాత్రూమ్ కిటికీ నుంచి కిందకు దూకింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో.. వెంటనే చికిత్స నిమిత్తం ఆమెని అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రజితను పరీక్షించిన వైద్యులు.. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకు న్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్ శత జయంతి వేడుకలు



బేతంచర్ల, ఉదయం న్యూస్:

బేతంచెర్ల పట్టణం సీఐటీయు కార్యాలయం నందు గురువారం ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న, "హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాధన్" శత జయంతిని పురస్కరించుకొని,ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల రైతు సంఘం కార్యదర్శి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, ఘనంగా నివాళులు అర్పించారు.ప్రొఫెసర్ స్వామినాధన్ 1925 ఆగస్టు 7వ తేదీన తమిళ నాడు లోని కుంభ కోణంలో జన్మించారు. 2023 సెప్టెంబర్ 28 న తుది శ్వాస విడిచారు.ఎంఎస్ స్వామి నాధన్ కుటుంబం మొత్తంగా వైద్య కుటుంబం.ఎంఎస్ స్వామినాధన్ భారతీయ వ్యవసాయ శాస్త్ర వేత్త. ఐపిఎస్ ను వదిలేసి, రైతుల కోసం వ్యవసాయ శాస్త్ర వేత్తగా మారాడు.స్వామినాధన్ ను అనేక విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. ముఖ్యంగా ఐక్య రాజ్య సమితి ద్వారా ఆయన మొదటి లి ప్రపంచ ఆహార పురాష్కారం లి పొందటం విశేషం. స్వామి నాధన్ రాజ్య సభ సభ్యుడుగా, మహిళా రైతుల హక్కులగురించి,పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి,సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణ ల విషయాలను ప్రస్తావించారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావలసిన మార్పులను వ్యక్త పరిచారు. వామ పక్షాలు కోరే వ్యవసాయ వనరుల విషయంలో జరిగిన సంస్కరణలను,తన నీవేదికలో పొందు పరిచారు. దున్నే వారికే భూమి, సాగు నీటి వనరులు ఉండాలని అనేవారు. తాను హరిత విప్లవ పితామహుడు అని అనిపించుకోవడం కంటే, లిముగ్గురు మహిళా శాస్త్ర వేత్తలకు తండ్రిలిగా, గర్వ పడుతున్నానన్న వ్యక్తి ఎఎస్ స్వామి నాధన్. 98 వ సంవత్సరాల జీవితం ముగిశాక, మోదీప్రభుత్వం స్వామి నాధన్ కు భారత రత్న అవార్డు ప్రకటించింది. హరిత విప్లవ పితామహుడికి బేతంచెర్ల రైతు సంఘం జోహార్లు అర్పించింది. స్వామి నాధన్ కమిషన్ సిఫార్సులను పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య బి. రామాంజనేయులు, మద్దిలేటీ, మధు, హుసేని, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అలర్ట్.. ఇక నుంచి అలా కుదరదు,



తెలంగాణ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడు తోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలు లోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశం.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి.

ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

### ఫీల్డ్ అసిస్టెంట్లకు గుడ్‌న్యూస్

ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.





# బరువు తగ్గడమే కాదు గుండెకు కూడా మంచిదే..!

బొబ్బర్లు.. వీటిని కొన్ని ప్రాంతాల్లో అలసంద గింజలని కూడా పిలుస్తుంటారు. బొబ్బర్లతో వడలు, పునుగులు, దోశలు ఇలా రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చు. బొబ్బర్లు రుచిగా ఉండటమే కాదు.. పోషకాలు అధికంగా ఉంటాయి. బొబ్బర్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఫోలిక్ యాసిడ్, రాగి, ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, సోడియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. బొబ్బర్ల మన డైట్‌లో తరచూ తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.. బొబ్బర్లు తరచు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో కరిగే డైటరీ ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం ప్లాస్మాలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బొబ్బర్లలోని ఫైటోస్టెరాల్స్ అనే స్టెరాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. బొబ్బర్లు మన ఆహారంలో చేర్చుకుంటే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ ముప్పు తగ్గుతుంది. బొబ్బర్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు.. లిపిడ్ ప్రొఫైల్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక పరిశోధనలు నిరూపించాయి.

**బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమి కంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్ టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధు లను దరిచేరకుండా రక్షిస్తుంది.**

షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.. బొబ్బర్లలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ వారి డైట్ తరచూ బొబర్లు చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, డయాబెటిస్ మెల్లిటస్ ముప్పును తగ్గించడానికి సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.




బొబ్బర్లలో కొవ్వు, క్యాలరీలు తక్కకువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడ తాయి. వీటిలో సోడియం కంటెంట కూడా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ కంటెంట్ సున్నా ఉంటుంది. ఇవన్నీ బరువు తగ్గిగంచడానికి , బరువును కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. బొబ్బర్లలోని ఫ్లేవనాయిడ్లు, మెగ్నీషియం, పొటాషియం గుండె కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ మార్కర్లను తగ్గిస్తుంది. బొబ్బర్లలో డైటరీ ఫైబర్, ప్రొటీన్ సమృద్ధిగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, రక్తపోటు స్థాయిలను కంట్రోల్‌లు ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో చాల్లీలో ఫైటోస్టెరాల్ సమ్మేళనాలు కూడా ఉంటాయి, ఇవి శరీరంలో లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి.

ఈ అనారోగ్యాలకు చెక్ పెడుతుంది.. బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్‌టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను దరిచేరకుండా రక్షిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుం ది. చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి. తద్వారా మృదువైన, ఆరోగ్యకరమైన చర్మం పొందవచ్చు.

# గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా..



గుడ్లలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పిల్లలు, పెద్దలు ఎక్కువగా తింటారు. కాబట్టి, ఎక్కువగా తీసుకొస్తారు. అయితే, వీటిని ఎక్కువ రోజులు అలానే తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి.

ఫ్రిజ్‌లో.. సాల్మొనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టొద్దు. గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపడకూ డదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పై భాగానికి కొంచెం వెడల్పుగా ఉండే భాగాన్ని కింద భాగాన్ని ఉంచాలి. దీని వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి.

మనం జనరల్‌గా వంటకి రిఫైండ్ ఆయిల్ వాడతారు. ఈ ఆయిల్‌తో రెండు వారాల పాటు గుడ్డు పాడవ్వకుండా చేయొచ్చు. గుడ్డు పెంకుపై కొద్దిగా వంట నూనె వేయండి. గుడ్లు కనీసం 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి.



టిష్యూ పేపర్స్.. గుడ్డు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే ఒక్కో గుడ్డుని టిష్యూ పేపర్స్‌తో చుట్టి స్టోర్ చేయండి. దీని వల్ల ఈ గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఇలాంటి కొన్ని టిప్స్ పాటిస్తే గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కాబట్టి, చక్కగా వీటిని ఫాలో అయి గుడ్లని ఎక్కువరోజులు తాజాగా ఉంచుకోవచ్చు.

# నీళ్లు తాగకూడదు..!






ఏదైనా ఆహారం తినేప్పుడు.. నీళ్లు తాగడం సహజం. అయితే, కొన్ని ఆహారపదార్థాలు తినేప్పుడు.. నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. చాలా ఆహార పదార్థాలతో నీరు తీసుకోవడం సురక్షితం కాదని అంటున్నారు, వీటి కారణంగా అజీర్ణం, అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అంటున్నారు. నీటితో కలిపి తీసుకోకూడని ఆహారం పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. అరటిపండు తినేప్పుడు నీళ్లు ఎక్కువగా తాగితే.. కడుపులోని గ్యాస్ట్రిక్ జ్యూస్‌లు కరిగిపోతాయి. దీని కారణంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అరటిపండ్లు తినేప్పుడు నీళ్లు తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

కమల, ద్రాక్షపండ్లు, బత్తాయి, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినేప్పుడు నీళ్లు తాగితే.. కడుపు అసౌకర్యంగా ఉంటుంది, కడుపు పూర్తిగా నిండిన అనుభూతి ఉంటుంది. వాటిని మితంగా తీసుకోవడం, అవి తిన్న తర్వాత గ్యాప్ ఇచ్చి నీళ్లు తాగడం మంచిది.

పెరుగులో ప్రొబయోటిక్స్ మెండుగా ఉంటాయి. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. ఈ ప్రోబయోటిక్స్ ఎఫెక్ట్ తగ్గుతుంది.

మసాలా ఆహారం, స్పైసీ ఫుడ్స్‌తో నీళ్లు ఎక్కువగా తాగితే.. అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నీరు వేడిని వ్యాపింపజేస్తుంది, మంటను మరింత తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్స్ తిన్నప్పుడు నోరు చల్లబరచడానికి పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు మంచి ఎంపిక.

రైస్‌తో పాటు నీళ్లు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రి యకు అవసరమైన యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. అన్నం తినేప్పుడు నీరు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా..

టీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ, ఎక్కువగా తాగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల ఏయే సమస్యలు వస్తాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆఫీసులో టీ తాగడం వల్ల శరీరానికి, మనసుకి రీఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా జాబ్ చేసేవారు రోజుకి రెండు సార్ల కంటే ఎక్కువసార్లు తాగుతారు. బాడీ రిఫ్రెష్ అవ్వడానికి అప్పడ ప్పుడు తాగడం మంచిది కాదు. అదే టీ తాగేటప్పుడు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.




ప్లాస్టిక్ కప్స్.. చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే, ఇది అస్సలు మంచిది కాదు. వీటి బదులు సిరామిక్ కప్స్‌లో తాగడం, టంబ్లర్ వాడడం మంచిది. ప్లాస్టిక్ కప్పుల నుండి టీ తాగడం వల్ల పేగుల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరతాయి. ముఖ్యంగా రోజుకి రెండు, మూడు సార్లు టీ తాగే వ్యక్తులకి ఇవి తాగిన ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయి. ఇవి క్యాన్సర్‌కి కారణవుతాయి. ఇది ఇలానే కొనసాగితే మీ ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. దీనిని బట్టి వంధ్యత్వ సమస్యలు కూడా వస్తాయి.



భోజన సమయంలో.. ఆఫీసులో టీ తాగడం వల్ల చాలా మందికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. బాగా అలసిపోయినప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. మధ్యాహ్న భోజనానికి గంట ముందు, గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిది. టెంపరేచర్.. మీరు ఆఫీస్‌లో ఏసీ రూమ్‌లో కూర్చుని ఉంటారు. ఆ టైమ్‌లో గోరువెచ్చని టీ తాగడం మంచిది. అయితే, ఆఫీస్ బయట వాతావరణాన్ని గమనించాలి. దీని గురించి చెప్పాలంటే, బయట వేడిగా ఉన్న సమయాల్లో ఎక్కువగా టీ తాగడం మానుకోవాలి.

పంచదార.. మీరు ఆఫీసులో ఎన్నిసార్లు టీ తాగుతున్నారో మాత్రమే మీరు ట్రాక్ చేస్తారు. కానీ, మీరు చక్కెరని కలిపిన ప్రతిసారి అది మీ రోజువారీ కేలరీలని పెంచుతుంది. రోజుకి సగటున తీసుకునే కేలరీలను 2000 అయితే, మీరు ఆఫీసులో రోజుకి రెండు, మూడు కప్పుల టీ తాగిన ప్రతి సారీ కనీసం ఓ చెంచా చక్కెర కలిపినా, ఆ చక్కెర మాత్రమే మీ శరీరానికి 300 కంటే ఎక్కువ కేలరీలను అందిస్తుంది. ఇది ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియ వంటి పనితీరుపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆఫీసులో పనిచేసినప్పుడు కొన్నిసార్లు అలసటగా అనిపించినప్పుడు కప్పు టీ తాగుతారు. అయితే, రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా టీ తాగితే నిద్రసమస్యలు రావడం పక్కా. టీలోని కెఫిన్ మనకు రీఫ్రెష్‌మెంట్ ఇచ్చినప్పటికీ రెండు కప్పులకి మించి తాగొద్దొని చెబుతున్నారు నిపుణులు.

# ముఖంపై ముడతలు తగ్గుతాయి..





వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు వస్తాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ముడతలు తగ్గుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకోండి.అందాన్ని పెంచడంలో ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా ముడతల్ని తగ్గించడంలో కూడా ఇంటి చిట్కాలను వాడొచ్చు. ఇందుకోసం కోడిగుడ్డు తెల్లసొన కూడా హెల్ప్ చేస్తుంది. తెల్లసొన వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గుతాయి. ఇది చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుపోయి చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మరి ఈ ఎగ్ మాస్క్ ఎలా ప్రిపేర్ చేయాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

ముడతలు రావడానికి కారణాలు.. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ముడతలు పెరుగుతా యి. స్కిన్ కేర్ లేకపోవడం, హై కెమికల్స్ క్రీమ్స్ వాడడం, పోషకాహార లోపం, హైడ్రేషన్ తగ్గడం వల్లే చిన్న వయసులో ముడతలు వస్తాయి. వీటికి ఇంటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చు. ఎగ్ వైట్, కాఫీ మాస్క్..

కావాల్సిన పదార్థాలు... 1 కోడిగుడ్డు తెల్లసొన, కాఫీ పొడి -1 చెంచా, టమాట రసం 2 చెంచాలు, తయారీ విధానం.. ముందుగా గుడ్డు తెల్లసొన బీట్ చేయండి. అందులోనే టమాట రసం, కాఫీ పొడి వేసి బాగా కలపండి. ముందుగా ఫేస్‌ని క్లీన్ చేసి ఓ టవల్‌ని వేడి నీటిలో ముంచి బాగా పిండాలి. టవల్ వేడిగా ఉన్నప్పుడే ముఖంపై పెట్టండి. దీంతో చర్మ రంధ్రాలు ఓపెన్ అవుతాయి. ఇప్పుడు గుడ్డులోని తెల్లసొనని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. బెనిఫిట్స్.. వారానికి రెండు సార్లు ఈ ఫేస్ మాస్క్ వాడితో చర్మ మలినాలు తొలగిపోయి మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మంపై ముడతలు, ఫైన్‌లైన్లని తగ్గిస్తాయి. ఇది క్లియర్ స్కిన్‌ని అందించి మంచి యాయిశ్చరై జింగ్ లక్షణాలను అంది చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.






తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. దీనిలో మెండుగా ఉండే.. ఔషధగుణాలు అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె, నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. తక్షణ శక్తి లభిస్తుంది. రోగనిరోధకతా పెరుగుతుంది. అయితే, మార్కెట్లో కల్తీ తేనె దందా ఎక్కువైంది. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో మిక్స్ చేస్తున్నారు. అడవి తేనె అని చెప్పుకూంటూ రోడ్ల పక్కన అమ్మేవారూ.. తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్నారు. అయితే, కల్తీ తేనె ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ తేనెను

# వాడుతున్న తేనె మంచిదేనా..?

ఇంట్లోనే ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో చూద్దాం. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి.. వాటర్ డిసోల్యూషన్ టెస్ట్ సహాయపడుతుంది. ఈ టెస్ట్ చేయడానికి, ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేయండి. ఆ తేనె స్వచ్ఛమైనదైతే.. అది నీటిలో సులభంగా కరగదు.. గ్లాసు అడుగున స్థిరపడుతుంది. ఒకవేళ మీ తేనె నీటిలో సులభంగా కరిగిపోతే.. అది కల్తీదని అర్థం. చాలా కంపెనీలు చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల సిరప్‌లు వేసి తేనె అని నమ్మిస్తున్నారు. ఇవి నీళ్లలో సులభంగా కరుగుతాయి. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి... పేపర్ టవల్ టెస్ట్ సులభమైన పద్ధతి. ఇది చేయడానికి పేపర్ టవల్ షీట్ తీసుకుని దానిపై తేనె వేయండి. తేనె స్వచ్ఛంగా ఉంటే.. పేపర్ టవల్ షీట్ దాన్ని త్వరగా పీల్చుకోలేదు. తేనె చుక్క స్టేబుల్‌గా ఉంటుంది. దాని సహజ స్నిగ్ధత, మందాన్ని ప్రదర్శిస్తుంది. ఒకవేళ పేపర్ టవల్ షీట్ తేనెను త్వరగా పీల్చుకుంటే అది కల్తీ అయ్యిందని అర్థం. దానిలి నీళ్లు, చక్కెర పాకం ఉండొచ్చు. తేనె కల్తీని గుర్తించడానికి.. హీట్ టెస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కొంచెం తేనె తీసుకుని.. వేడి చేయండి. స్వచ్ఛమైన తేనె కారామెలైజ్ అవుతుంది, బంగారు రంగులోకి మారుతుంది, మంచి వాసన వస్తుంది. ఒకవేళ తేనె కల్తీదైతే.. తేనె కాలిపోతుంది, కాలిన వాసన వస్తుంది. తేనె రంగు ద్వారా.. దాని స్వచ్ఛతను గుర్తించ వచ్చు. స్వచ్ఛమైన తేనె సాధారణంగా బంగారం, కాషాయం రంగులో ఉంటుంది. తేనె వచ్చే మూలం బట్టి కూడా దాని రంగు కొద్దిగా మారవచ్చు. మీ తేనె చాలా స్పష్టంగా కనిపిస్తే, లేత రంగులో ఉంటే.. దానిలో నీరు, స్వీటెనర్లు యాడ్ చేశారని అర్థం. తేనె కాలక్రమేణా మందంగా మారుతుంది, స్ఫటికలుగా మారుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా సహజమైనది, ఇలా జరిగితే అది స్వచ్ఛమైనదని అర్థం. ఒకవేళ మీ తేనె ఎప్పటికీ స్ఫటికలుగా మారకుండా, ద్రవ స్థితి లోనే ఉంటే.. అది ఉత్పత్తి సమయంలో అధిక వేడి, ప్రాసెసింగ్‌కు గురైందని అర్థం. ఇవి స్ఫటికీకరణకు కారణమయ్యే సహజ ఎంజైమ్‌లు, కణాలను నాశనం చేయ గలవు. వెనిగర్‌ను ఉపయోగించి.. తేనె స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన తేనెకు సహజంగా ఎసిడిక్ స్వభావం ఉంటుంది, వెనిగర్ మాదిరిగానే తక్కువ ఉంటుంది. కాబట్టి ఇది దానితో వెంటనే రియాక్ట్ అవ్వదు. కల్తీ తేనెలో నీరు, చక్కెర యాడ్ చేసి ఉండవచ్చు.

# డెస్క్ బాజ్ చేస్తున్నారా..?

ఆఫీసుల్లో కుర్చీ మీద కూర్చొని పనిచేయడాన్ని మనం సంతోషంగా భావిస్తాం. అయితే గంటల తరబడి కుర్చీకి అతుక్కుపోయి పనిచేయడం మన ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక శ్రమలేనివారికి, ఎక్కువసేపు కూర్చువడం, డెస్క్ జాబ్ చేసే వాళ్లకు, నిశ్చల జీవనశైలి పాటిస్తున్నవారికి మతిమరపు వచ్చే ముప్పు ఎక్కవగా ఉంటందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అయినప్పటీకీ జీన్స్, వయస్సు, జీవనశైలి ఎంపికలు, హెల్త్ కండీషన్ కూడా మతిమరపు వచ్చే అవకాశాన్ని ప్రభావితం చేయగలవని నిపుణులు చెబుతున్నారు. అయితే శారీరకంగా చురుగ్గా ఉండే వారితో పోలిస్తే నిశ్చల జీవనశైలి ఉన్న వ్యక్తులకు చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం గుర్తిం చింది. శారీరక శ్రమ స్థాయిలతో సంబంధం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చిత్తవై కల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం చూపించింది.



ఈ జాగ్రత్తలు తీసుకోండి.. కూర్చునే చోట టేబుల్‌ను బాగా పైకి కాకుండా, కిందకు కాకుండా సరైన పద్ధతిలో అమర్చుకోవాలి. చేతులపై ఒత్తిడి పడకుండా అవి సేదతీరేలా టేబుల్‌పై ఉంచుకునేలా టేబుల్‌ను అమర్చుకోవాలి. కుర్చీని కూడా బాగా ఎత్తులో కాకుండా, బాగా కిందకు కాకుండా కాళ్లను నేలకు ఆనించేలా మాత్రమే కుర్చీ ఉండేలా చూసుకోవాలి. ఎక్కువసేపు కూర్చోకుండా గంట, గంటన్నరకు ఒకసారి లేచి అటూఇటూ నడవాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.



శారీరక శ్రమ లేకపోవడం.. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తక్కువవుతుంది, ఇది డిమెన్షియా ముప్పు పెంచుతుంది. రెగ్యులర్ వ్యాయామం మెదడుకు రక్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ వ్యాయామం చేస్తే.. అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

# హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం... మాట నిలబెట్టుకున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**హైదరాబాదు నుండి హజ్ యాత్రను పూర్తి చేసుకొచ్చిన 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం...... గాజుల ఖాదర్ బాషా. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి..**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



హైదరాబాద్ నుండి వచ్చినహజ్ యాత్రికులకు ఇచ్చిన మాట ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కుతుందని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.... హజ్ యాత్ర కొరకు 2025 వ సంవత్సరంలో 72 మంది విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రాన్ని మొదట ప్రాధాన్యతగా ఎన్నుకున్నారు యాత్రికులు తక్కువగా ఉండడంతో విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దు చేయడం జరిగింది అందువల్ల వారంతా హైదరాబాద్ నుండి వెళ్లి యాత్రను పూర్తి చేసుకుని వచ్చారు వారందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిందని గాజుల ఖాదర్ బాషా తెలిపారు 2026 వ సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళేవారు విజయవాడ నుండి వెళ్తే వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు .ముస్లింల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని గతంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి కూడా ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలాలు లేవు అని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తే చంద్రబాబు నాయుడు గారు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమందికి రుణ సౌకర్యాలు కల్పించి. వారికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని తెలిపారు ఇమామ్ మోసంలకు వేతనాలు మరియు విదేశీ విద్య కింద బాగా చదువుకొనే విద్యార్థులకు స్కాలర్షిప్లు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు

# సోయం బాబురావు తెల్ల వెంకటరావు పై కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కంప్లైంట్

**ఉదయం న్యూస్ వనపర్తి**



బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ చవాన్ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ పతి నాయక్ గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న తెల్లం వెంకటరావుని. సోయం బాబురావుని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ని కలిసిన గిరిజన సంఘాలుప్రకృతిని నమ్ముకొని కష్టపడి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవించే గిరిజన తెగల మధ్య రిజర్వేషన్ చిచ్చులు పెట్టి వారి మధ్య అగాధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని స్వయంబాబు రావు తెల్లం వెంకట్రావు అదే విధంగా కొంతమంది కలిసి వివిధ రకాల కుట్రలు చేస్తున్నారని ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ కేసు వేణుగోపాల్ ని కలిసి వారిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది బంజారా సమాజం ఎంతో పురాతనమైన చరితుందని బంజారా సమాజం రిజర్వేషన్ ఇచ్చిన ఇందిరాగాంధీని ని కాంగ్రెస్ పార్టీని అవమానించే విధంగా వారు సుప్రీంకోర్టులో బంజారా తొలగించాలని కుట్ర చేస్తూ కేసు వేయడం అనేది కాంగ్రెస్ పార్టీకే అవమానమని ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న భద్రాచలం ఎమ్మెల

# చేనేతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నది ముమ్మాటికీ మోసమే..

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



చేనేత కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నదంతా మోసమేనని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నేతన్న కుటుంబాలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిక వారసత్వానికి చిహ్నం మన చేనేతలే నన్నారు.- నిండైన భారతీయతకు, మన అస్తిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే నేతన్న సంక్షేమానికి ఈ ప్రభుత్వాలు ఏమి చేశాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నది ముమ్మాటికీ మోసమే అన్నారు. చేయూతనివాల్సిన రంగాన్ని మోడీ గారు చేసింది నిర్వీర్యమే అన్నారు. చేనేత సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేంద్ర బడ్జెట్ లో కేటాయిస్తామని చెప్పి. ముష్టి రూ.200 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడం దారుణం అన్నారు. చేనేత వస్త్రాల మీద 5 శాతం జీఎస్టీ మోపి నేతన్నలకు కేంద్రం వెన్నుపోటు పొడిచిందన్నారు. ప్రతి మగ్గానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి . ఇప్పుడు సగానికి సగం మగ్గాలకు కోతపెట్టి చంద్రబాబు గారు తీరని అన్యాయం చేస్తున్నా రన్నారు.రాష్ట్రంలో 1.70 లక్షల మగ్గాలు ఉంటే కేవలం 62 వేల మగ్గాలకు మాత్రమే ఉచిత కరెంటు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంటు ఇచ్చి చేతులు దులుపుకోవడం దుర్మార్గపు చర్య అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చేనేతల కోసం ఇచ్చిన 25 హామీలను కూటమి ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది.చేనేత సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. చేనేత వస్త్రాల మీద జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కాదు..మొత్తం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చేనేత సహకార వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాన్ని మెరుగుపరచాలని, ప్రతి మగ్గానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలన్నారు. చేనేతలకు సబ్సిడీ కింద బాకీ పడిన రూ.156 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి చేనేతకు హెల్త్ కార్డ్ అందించాలన్నారు. బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు.- చేనేతల ఉత్పత్తులను కేంద్ర ప్రభుత్వాలు కొనుగోలు చేసి నేతన్నలకు ఉపాధి కల్పించాలన్నారు. చేనేతల రుణమాఫీ సౌకర్యం అందుబాటులోకి తేవాలన్నారు. చేనేతలకు గ్రామీణ ప్రాంతాల్లో భూములు కేటాయించి అందులో హౌజ్ కం వర్క్ షెడ్ లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలన్నారు. నేతన్నలకు సరిపడా నూలును సబ్సిడీ రేట్లకు ప్రభుత్వమే అందించాలని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను చేనేతల పక్షాన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైయస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం చేనేత వస్త్రాన్ని ధరిద్దాం నేతన్నకు అండగా నిలుద్దాం!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగాచట్టంపోగును వస్త్రంగా మలచి, మనిషి అభిమానం కాపాడేది చేనేత. చేనేత వస్త్రం కేవలం ఒక వస్తువు కాదు, అది మన సంస్కృతికి, సంప్రదాయానికి, కళాత్మకతకు ప్రతీక. మన అస్థిత్వాన్ని, అసలైన గుర్తింపును చాటిచెప్పే చేనేత వస్త్రాలను ధరించడం మనందరి బాధ్యత.

జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతి ఏటా ఆగస్టు 7న జరుపుకుంటాము. 1905లో ఇదే రోజున స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది. విదేశీ వస్తువులను బహిష్కరించి, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని ఆనాడు పిలుపునిచ్చారు. ఈ స్ఫూర్తితోనే, మన చేనేత రంగాన్ని, దానిపై ఆధారపడి జీవించే నేతన్నలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

చేనేత కార్మికులు ఎంతో శ్రమించి, తమ కళా నైపుణ్యంతో అందమైన వస్త్రాలను సృష్టిస్తారు. అయితే, నేడు యంత్రాలతో పోటీ పడలేక, ఆధునిక చేనేత వృత్తి క్షీణించి పోతోంది. ఈ పరిస్థితిని మార్చడానికి మనం ఒక్క అడుగు వేయాలి. చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా వారికి ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, మన సాంప్రదాయ వృత్తిని కాపాడుకున్నవారమవుతాం.

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని ధరించాలని ప్రతి ఒక్కరినీ కోరుకుందాం. మన నేతన్నలకు మరింత ప్రోత్సాహం అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపుదాం. ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు నిరంతర ప్రక్రియగా మారాలని ఆశిద్దాం.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# మొరాయించిన ప్రైవేట్ బస్సు టెన్షన్లో ట్రాఫిక్ పోలీసులు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 7**




తిరుపతి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులందరూ భక్త కన్నప్ప వంతెన ద్వారా వాయులింగేశ్వరుని దర్శనార్థం వస్తుంటారు. అయితే ఈ వంతెన పై 3 రోజులుగా ప్రైవేటు బస్సు మొరాయించింది. ఈ వాహనం ఆగిపోవడంతో సిక్కం ముఖ్యమంత్రి, కర్ణాటక హెూం శాఖ మంత్రి వచ్చినప్పుడు స్థానిక పోలీసులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ట్రాఫిక్ కు అడ్డంకిగా వాహనాలు నిలబడిపోయినప్పుడు వాటిని ఇబ్బందులు లేని ప్రాంతాలకు తీసుకెళ్లేలా క్రేన్లు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. ఈ దిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది

# అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**ఉదయం న్యూస్ వనపర్తి**



హై స్కూల్ కాలేజీ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ల, కాలేజీల నుండి బస్సు సౌకర్యం కల్పించాలనీ. విద్యార్థులను సకాలంలో పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలనీ ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈరోజు రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్ దగ్గరకు వెళ్లి విద్యార్థుల సౌకర్యార్థం ప్రయాణ సమస్యలపై వినతి పత్రం సమర్థం చి ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లా కేంద్రంలో పలు ప్రభుత్వ కాలేజీ, పాఠశాలలకు హాస్టల్ లు దూరంగా ఉండడంతో ,విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వేరే సమయం తక్కువగా ఉండడంతో ఆ దూరం నడవలేక లేటుగా వెళ్లి ప్రతిరోజు అధ్యాపకులచే తన్నులు తింటూ చదువు చదవలేక, సకాలంలో పోలేక వారి చదువులకు ఆటంకం కలుగుతుందని వెంటనే సంబంధిత అధికారులు కల్పించుకొని జిల్లా కేంద్రంలో ఉన్న దూర ప్రాంతాలకు హాస్టల్ నుండి బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల సకాలంలో స్కూల్లకు కాలేజిలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు,కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణం - పచ్చదనం మన అందరి బాధ్యత

**రాయచోటి ఆగస్టు 7 ఉదయం ప్రతినిధి**



పర్యావరణాన్ని రక్షించడం పచ్చదనం ఏర్పాటు చేయడం మనందరి బాధ్యతని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గురువారం నాడు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ %-% "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అన్న నినాదాన్ని వినిపిస్తూ, చెట్లు నాటడం వలన ఏర్పడే పచ్చదనం, శుద్ధమైన వాయువు, కాలుష్య నివారణ, సమయానికి వర్షాలు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలను వివరించారు. మానవాళి భవిష్యత్తు హితం కోసమే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పారిశ్రామికీకరణ నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీఫారెస్టేషన్ కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ %-% "చెట్లు నరికితే ఇక్కట్లు, చెట్లుప్రగతికి మెట్లు" అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక్క మొక్కను నాటి, దానికి జీవం పోసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆక్సిజన్ నిల్వలు పెరిగేలా చేయాలంటే మనందరం కలిసి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీ కె. రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులే స్వీకరించగా, ఈ కార్యాచరణ ప్రతి సంవత్సరం చేపట్టాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ప్రతిజ్ఞను కూడా విద్యార్థులు చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎన్ఎస్ఎస్ బృందం ప్రత్యేక కృషి చేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు అధ్యాపకులు.

# ఘనంగా ఆత్మీయ సన్మానం

**ఆగస్టు 7. కర్నూలు**



జనరల్ ట్రాన్స్ఫర్ ద్వారా ఈ తాండ్రపాడు phc నుండి ఇటీవలే బదిలీ అయిన మెడికల్ ఆఫీసర్ DR విజయ మాధురి మరియు ANM లను ఘనంగా సన్మానించిన PHC సిబ్బంది... ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన మెడికల్ ఆఫీసర్ DR విజయ మాధురి మాట్లాడుతూ ఉద్యోగం లో బదిలీ అనేది సర్వసాధారణం ఆయన ఇక్కడ అందరితో కలిసి పనిచేసి ఒక కుటుంబం లాగా కలసి పోయి ఇప్పుడు ఇక్కడినుండి బదిలి పై వెళ్ళడం బాధించే విషయం అయిన వెళ్ళక తప్పదన్నారుఈ సందర్భంగా phc moలు dr మంజుష.. మరియు dr మనోజ్ కుమార్ మాట్లాడుతూ మనం ఎక్కడ పనిచేసిన ప్రజలకు మంచి పని చేయాలని సహ ఉద్యోగులతో కలసి మెలసి ఉండాలని సిబ్బందికి గుర్తు చేశారు ఈ సందర్భంగా phc నుండి బదిలి పై వెళ్ళిన మెడికల్ ఆఫీసర్ %DR% విజయ మాధురి మరియు ANM లను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో లో PHC సిబ్బంది మక్బూల్ ధానమ్మ. శ్రీనివాసులు సత్యనారాయణ శేఖర్ .%MLHP% లు ANM లు ఆశా లు తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు వసూళ్లు సహించం :డీఎస్పీ



**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 7**

వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకుందామని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో చవితి ఏర్పాట్లపై మీడియాతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చవితి ఉత్సవాలను ఆయా కమిటీ నిర్వాహకులు నిబంధన మేరకు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వేడుక పేరుతో బలవంతపు వసూళ్ల కు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక ప్రతిమలను కొలువుదీర్చే కమిటీలు, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, ఆరోగ్య, మున్సిపాలిటీ, పంచాయతీ, తదితర శాఖల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు డీజే లు బాణసంచా కాల్చడం నిషేధమన్నారు. వినాయక మండపాల వద్ద దీపాలంకరణ సమయంలో అలాగే నిమజ్జన ఊరేగింపులో అడ్డు వచ్చే విద్యుత్ తీగల విషయంలో ఆయా కమిటీ నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ గోపి, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య అధికారిగా డాక్టర్ కిరణ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిగా డాక్టర్ కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వైద్య అధికారిగా ఉన్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లారు.దీంతో కౌతాళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కిరణ్ ను తుగ్గలి కు ఇన్చార్జ్ వైద్యాధికారిగా ప్రభుత్వం నియమించడంతో డాక్టర్ కిరణ్ తుగ్గలి వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు కూడా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా హాస్పిటల్ కి వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్ నాగమ్మ ,స్టాఫ్ నర్స్ రామ్ లక్ష్మి ,ఫార్మసిస్ట్ రమేష్,ల్యాబ్ టెక్నీషియం మౌలాలి,వైద్యశాల సిబ్బంది రాజు,రాజేశ్వరి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**




శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ఈ రోజు సుమేదజ్యోషి, రంగారెడ్డి జిల్లా వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, శివాష్టకం, శివపార్వతికల్యాణం, నమశ్శివాయతే. శివతాండవం, భో శంభో, తదితర గీతాలకు శ్రీవిద్య, మేదస్వి, దీక్షిత,కుశాల, స్పందన, రక్ష, గీతిక, పూజిత, గ్రీష్మ, సుమేధ, సహస్ర, నిధి, ఆదిత్రి, స్నిగ్ధ తదితరులు నృత్యప్రదర్శన చేశారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం






# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి

దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి


పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు.



భారత్–చైనా యుద్ధం ఆధారంగా

# 120 బహాదూర్

–లీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.






# విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్

విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే



# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

హీరోయిన్ మృణాళ్ ఠాకూర్ ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.




# మృణాల్ ప్రేమలో ధనుష్

చక్కర్లు కొడుతున్న రూమర్స్ కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.

పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

జాతీయ చలనచిత్ర

# అవార్డులపై విమర్శలు



జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృద్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృద్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృద్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృద్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు.

ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,